



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక







ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :64 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 07 ఆదివారం డిసెంబర్2025


## పోక్సో చట్టం దుర్వినియోగంపై

# కలకలం



- సవరణల ఆవశ్యకతపై నిపుణుల డిమాండ్
- లక్ష్యం మంచిదే, కానీ దుర్వినియోగంతో నిందితులుగా మారుతున్న అమాయకులు



అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైదరాబాద్ : దేశవ్యాప్తంగా పిల్లలపై లైంగిక నేరాలను నిరోధించడానికి 2012లో ప్రవేశపెట్టబడిన 'ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ ఆఫెన్సెస్ (పోక్సో) చట్టం' దాని దుర్వినియోగం కారణంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ చట్టం కింద నమోదు అవుతున్న కేసులలో గణనీయమైన సంఖ్యలో కేసులను తప్పుడు ఆరోపణలు లేదా వ్యక్తిగత కక్ష సాధింపులకు ఉపయోగిస్తున్నారని పలు నివేదికలు, కోర్టు తీర్పులు స్పష్టం చేస్తున్నాయి.

**దుర్వినియోగం ఎలా జరుగుతోంది?**

పోక్సో చట్టంలోని ప్రధాన అంశం, బాధితులైన పిల్లల వాంగ్మూలంపైనే అధికంగా ఆధారపడటం. అయితే, కింది సందర్భాలలో ఈ చట్టం తప్పుదారి పడుతోందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు లేదా పొరుగువారితో చిన్న గొడవలు ఉన్నప్పుడు, ప్రత్యర్థులపై తప్పుడు పోక్సో కేసులు పెట్టి ఇరికించడం.ప్రేమ వ్యవహారం 18 ఏళ్లలోపు యువతి, 18 ఏళ్లు పైబడిన యువకుడి మధ్య ఇష్టపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ, కుటుంబ సభ్యుల ఒత్తిడితోనో లేదా సంబంధం విఫలమైనప్పుడో చట్టం ప్రకారం పోక్సో కేసు నమోదు కావడం. ఇక్కడ, ఇరు పక్షాలు ఒప్పుకున్నప్పటికీ, చట్టం నిందితుడిని నేరస్తుడిగా పరిగణిస్తుంది. కొన్ని సందర్భాల్లో, పిల్లలు లేదా వారి తల్లిదండ్రులు ఇతరుల ఒత్తిడికి లేదా భయపెట్టడానికి లోనై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నట్టు కోర్టులు గుర్తించాయి. గతంలో ప్రముఖ న్యాయవాది పద్మజ రావు మాట్లాడుతూ"పోక్సో అనేది అమాయక పిల్లలను రక్షించడానికి రూపొందించబడింది. కానీ, అమాయకులను రక్షించడంలో విఫలమై, కొందరిని నిందితులుగా మారుస్తోంది. న్యాయం జరగడం లేదు."ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## అంపశయ్యపై 'ఇండియా' కూటమి

**-: ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు**

- నితీశ్ పాత్రపై పాత చర్చల గుర్తు
- బిహార్ ఫలితాలతో విపక్ష పరిస్థితి మరింత దిగజారం
- కూటమికి సమగ్రత తప్పనిసరి అని సూచన




న్యూఢిల్లీ, డిసెంబర్ 06 (నవజ్యోతి ప్రతినిధి): విపక్ష 'ఇండియా' కూటమి పరిస్థితి రోజు రోజుకూ మరింత బలహీనంగా మారుతోందని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, ఎన్‌సీపీ నేత ఒమర్ అబ్దుల్లా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ కూటమి వెంటిలేటర్‌పై ఉన్నట్టుగా కనిపిస్తోందని, బిహార్ సీఎం నితీశ్ కుమార్‌ను తిరిగి ఎన్డీయే వైపు నెట్టేసినట్టుగా తాము ప్రవర్తించామని స్పష్టం చేశారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒక సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు విపక్ష శ్రేణుల్లో కలకలం రేపాయి.

## రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను

# అందిస్తున్నాం



**తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మాడల్‌ను ప్రకటించబోతున్నాంమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు....**

అక్షర విజేత దేవరకొండ రూరల్

దేవరకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరి ఉత్పత్తి, శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1 గా ఉన్న తెలంగాణను భవిష్యత్తులో మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును, భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తున్నట్టు చెప్పారు.

## భారత్ సమస్యలకు పాక్ సైన్యమే కారణమని జైశంకర్ ఆవేదన




# అందుకే ఇలాంటి పరిస్థితులు

అధికారం కానీ, సంపద కానీ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతమైతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయో ఇండిగో ఉదంతం తెలియజేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం సూచించినప్పటికీ, విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఆయన విమర్శించారు. ఫలితంగానే ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు తలెత్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇండిగో వెనక్కి తగ్గకపోయినా, కేంద్రం మాత్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని కేటీఆర్ విమర్శించారు. పైలట్ల విషయంలో ఏడాది క్రితం డీజీసీఏ కొన్ని షరతులు విధించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలోని విమానయాన సంస్థలు టాటా, ఇండిగో చేతుల్లోనే ఉన్నాయని ఆయన అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండాలని, అయితే అది నాణ్యతతో కూడుకుని ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.



# రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం.

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఆ సదస్సులో తెలంగాణ అభివృద్ధి మాడల్‌ను ఆవిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటిస్తామన్నారు.
రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుంది. తెలంగాణలో నిరుపేదలకు ఇస్తున్న సన్నబియ్యం దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లో ఇవ్వడం లేదు. సన్నబియ్యం పంపిణీలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. పేదవారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అదనంగా మరో 25 వేల ఇండ్లను మంజూరు చేశాం.
గిరిజన, ఆదివాసీల కోసం అతిపెద్ద సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసి ఒక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసుకుందాం. ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం.
తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపించి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేయిస్తా.. అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనులు.. 13 కోట్ల రూపాయలతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం.2.5 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు. 50 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు.2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ – అభివృద్ధి పనులు. 2 కోట్ల రూపాయలతో బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు.11.33 కోట్ల రూపాయల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళలా సంఘాలకు అందజేత.

# అంపశయ్యపై 'ఇండియా' కూటమి:

న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2023లో విపక్ష ఐక్యానికి నితీశ్ చేసిన ప్రయత్నాలను ఆయన మరోసారి గుర్తుచేశారు. అప్పట్లో జరిగిన సమావేశంలో నితీశ్‌ను 'ఇండియా' కూటమి కన్వీనర్‌గా చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగినట్టు వెల్లడించారు. తామంతా ఆయన పేరును బలంగా ప్రతిపాదించినప్పటికీ, మరో నేత వీటో శక్తితో ఆ నిర్ణయాన్ని అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయం అప్పట్లో విపక్ష పార్టీల మధ్య పెద్దవిభేదాలకు దారితీసినట్లు ఆయన వ్యాఖ్యానించారు. నితీశ్ కుమార్ జేడీయూ, ఆర్జేడీతో కొద్దికాలం భాగస్వామ్యాన్ని కొనసాగించిన తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల ముందు తిరిగి ఎన్డీయేలో చేరింది. ఆ నిర్ణయం అప్పటి నుంచే విపక్ష శ్రేణుల్లో పెద్ద సంక్షోభానికి నాంది పలికిందని ఒమర్ అన్నారు. తాజా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించగా, ఆర్జేడీ%–%కాంగ్రెస్ కూటమి కేవలం 35 స్థానాలకే పరిమితమైనట్లు ఆయన పేర్కొన్నారు. ఇండియా కూటమి కోలుకుంటోందని అనుకుంటున్న సమయంలో బిహార్ ఫలితాలు మరలా పరిస్థితిని దిగజార్చాయని ఆయన విచారం వ్యక్తం చేశారు.
బిహార్‌లో జేఎంఎంను మహాగఠ్‌బంధన్‌లో చేర్చుకోకపోవడాన్ని ఒమర్ తీవ్రంగా తప్పుపట్టారు. రేపు జేఎంఎం జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమిని వీడితే దానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. విపక్షంగా మనం ఐక్యంగా నడవాలంటే ప్రతి భాగస్వామి పార్టీ గౌరవించబడాలని, సమగ్రత అవసరమని ఆయన సూచించారు. లేదంటే రాష్ట్ర పరిమితితోనే కూటములు మిగిలిపోతాయని హెచ్చరించారు. అంతకుముందు బీజేపీ పోరాట పటిమను ఆయన ప్రస్తావించారు. ఎన్నికలను తమ ప్రాణాధారంలా భావించి బీజేపీ పనిచేస్తే, విపక్షం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఒమర్ అన్నారు. ఎన్డీయే తరహాలో 24 గంటలు, 7 రోజులు ఎన్నికల యుద్ధ ధోరణితో విపక్షం పని చేయడం అవసరమని, లేనిపక్షంలో కూటమి పునరుద్ధరణ అసాధ్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# భారత్ సమస్యలకు పాక్ సైన్యమే కారణమని జైశంకర్ ఆవేదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 (నవజ్యోతి ప్రతినిధి):
భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాకిస్థాన్ సైన్యమే మూలం అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి భద్రతా పరంగా ఎదురయ్యే ప్రతీ కీలక సమస్య వెనుక పాక్ సైన్యం ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిక్షణా శిబిరాలు, శత్రుత్వపు విధానాలే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ రాజకీయ వ్యవస్థ కన్నా ఆర్మీ చేతుల్లోనే అసలు అధికారముందని, అదే భారత్‌పై శత్రుత్వాన్ని నిరంతరం రెచ్చగొడుతోందని మండిపడ్డారు.
జైశంకర్ మాట్లాడుతూ, పాక్ సరిహద్దులకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఉగ్రవాద పునాదులు మొదలుకుని ఆయుధాల సరఫరా వరకు ప్రతిదీ పాక్ సైన్యం పర్యవేక్షణలోనే జరుగుతోందని వ్యాఖ్యానించారు. "ఉగ్రవాదాన్ని పెంచి పోషించే విధానం, శిక్షణా శిబిరాల ఏర్పాటు, భారత భూభాగంపై కుట్రలు... ఇవన్నీ చూసినప్పుడు దాడుల వెనుక ఎవరున్నారో స్పష్టంగా తెలుస్తుంది. ఇదంతా ఆర్మీయే చేస్తోంది" అని ఆయన అన్నారు. పాక్ సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్‌పై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. "ఎలా మంచి, చెడు ఉగ్రవాది అన్న తేడా ఉండదో... అలాగే మంచి నాయకుడు, చెడు నాయకుడు అన్న తేడా కూడా సైన్యంలో ఉండదు. నాయకుడు చేసే పనులే అతని నిజ స్వరూపాన్ని చెబుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ, భారత ప్రభుత్వం సంపూర్ణ నియమ నిబంధనలతో, పూర్తి బాధ్యతతో చర్యలు చేపట్టిందని, దేశ ప్రజలకే కాదు అంతర్జాతీయ సమాజానికీ జవాబుదారీగా వ్యవహరించామని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేసిన ఆపరేషన్ సిందూర్‌లో భారత్ పాకిస్థాన్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో ఏకకాలంలో 24 క్షిపణి దాడులు జరిపి 70 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని వివరించారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారన్నారు. దీంతో తట్టుకోలేక పాకిస్థాన్ ఎల్‌ఓసీ వెంబడి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. ఎన్నాళ్లూ కొనసాగిన ఉద్రిక్తతల తరువాత మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ఆయన అన్నారు. భారత భూభాగంపై ఎవరైనా సవాళ్లు విసిరితే వాటికి తగిన సమాధానం ఇవ్వగలిగిన శక్తి–సామర్థ్యాలు భారత్ వద్ద ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

### అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశం

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ ను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రు లోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం అయినా సందర్శించారు.
రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. దిగుబడి ఎలా వస్తుంది, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ఎలా జరుగుతోంది, గన్ని సంచులు లభ్యతలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ధాన్యం సేకరణ చేసిన తరువాత డబ్బులు రైతులు ఖాతాల్లో 48 గంటలలో పడుతున్నాయా అని ఆరా తీశారు. కౌలు రైతులు అకౌంట్లో ధాన్యం డబ్బులు పడుతున్నాయా అని అడుగుగా సీ సీ ఆర్ సి కార్డులు ఉన్న కౌలు రైతులకు డబ్బులు పడుతున్నాయని, గన్ని సంచులు సకాలంలో అందిస్తున్నారని, దిగుబడులు తక్కువ వచ్చిన అధికారులు సహకారం వల్ల ఇబ్బందులు ఏమీ లేవని రైతులు చెప్పారు
అనంతరం గన్ని సంచులు నమోదు రిజిస్టర్ ను, తేమశాతం చూసే పరికరాలను పరిశీలించారు. ధాన్యం తేమశాతం చూడక ముందు, తరువాత నమూనాలను పరిశీలించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా రైతులు తీసుకు వెళు తున్నారా అని సహకార శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువెళ్లిన టార్పాలిన్లు వివరాలను రిజిస్టర్ రాసుకుని వారి అవసరం తీరగానే తిరిగి తీసుకోవాలని అన్నారు. గన్ని సంచులు తూకం, ట్రక్కులు రవాణా, మిల్లులకు తరలింపు దిగుమతులు వంటి అంశాలలో సంపూర్ణ



సమన్వయం ఉండేలా చూసుకోవాలని త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులకు సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సి హెచ్ రవికుమార్, డీటీలు సీతారత్నం, జయలక్ష్మి, ఎం ఎల్ ఓ రవికుమార్, విలేజ్ అసిస్టెంట్ అజయ్, వీఆర్వో దుర్గా, ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు ఉన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## -రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట (అక్షర విజేత) :ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత,ప్రముఖ న్యాయ వాది,గొప్ప ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త,గొప్ప రాజకీయ వేత్త,భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్
సేవలు చిరస్మరణీయమనిరాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు.
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా
మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబుల ఆధ్వర్యంలో శనివారం ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించ్చారు.
ఈ సందర్భంగా
రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ ఆధునిక భారతావనిలో సమ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు అంబేద్కర్ అని ప్రస్తుతించారు.
ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని లిఖించి ఈ దేశ పౌర సమాజానికి అందించిన డాక్టర్ అంబేద్కర్ సేవలను ఎన్నటికీ మరువ జాలమన్నారు.
మానవ హక్కుల ఉద్యమ పితామహుడు డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో అంతా నడుచుకోవాలని
రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు,రాష్ట్ర నాటక అకాడమీ సభ్యులు పల్లా విలియం కేరి,ఆ పార్టీ నాయకులు పెదిరెడ్డి శ్రీను,దేవరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# పోక్సో చట్టం దుర్వినియోగంపై కలకలం

**చట్టంలో చేయాల్సిన కీలక సవరణలు**

చట్టం యొక్క పవిత్రతను కాపాడటానికి, దానిని దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి నిపుణులు మరియు ప్రజా సంఘాలు ప్రధానంగా ఈ కింది సవరణలను డిమాండ్ చేస్తున్నాయి.

**1. సమ్మతి వయస్సుపై స్పష్టత**

పోక్సో చట్టంలో లైంగిక సంబంధాలకు సమ్మతి వయస్సు 18 ఏళ్లుగా ఉంది. ఈ వయస్సును 16 ఏళ్లకు తగ్గించాలని లేదా, 16 నుంచి 18 ఏళ్ల మధ్య ఇరు పక్షాల మధ్య స్వేచ్ఛా సమ్మతి ఉంటే, ఆ కేసులను పోక్సో పరిధి నుంచి మినహాయించి, ఇతర చట్టాల కింద విచారించాలని బలమైన డిమాండ్ ఉంది.

2. తప్పుడు కేసులపై కఠిన చర్యలు
ఫిర్యాదు ఉద్దేశపూర్వకంగా తప్పుడుది అని విచారణలో రుజువైతే, ఆ ఫిర్యాదుదారులపై (లేదా వారిని ప్రేరేపించిన వారిపై) చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడానికి చట్టంలో ఒక ప్రత్యేక సెక్షన్‌ను చేర్చాలి. ఇది దుర్వినియోగాన్ని అరికడుతుంది.

**3. మానసిక విచక్షణ పరిశీలన:**

నేరం వెనుక ఉన్న ఉద్దేశాన్ని విచారణలో తప్పనిసరిగా పరిగణించాలి. ఉద్దేశం లేకుండా, పరిస్థితుల ప్రభావంతో జరిగిన వాటిని కఠినమైన పోక్సో సెక్షన్ల కింద కాకుండా, మరింత సానుకూలంగా విచారించాలి.

**4. ప్రత్యేక కోర్టుల పర్యవేక్షణ**

5. పోక్సో కేసులను విచారించే ప్రత్యేక కోర్టులలో, సాక్ష్యాల విచారణ మరియు



రికార్డింగ్ సమయంలో, కేసు యొక్క వాస్తవికతను నిర్ధారించడానికి సైకలాజికల్ కౌన్సిలింగ్ బృందాలను తప్పనిసరి చేయాలి.

**భవిష్యత్తు కార్యాచరణ**

పోక్సో చట్టం యొక్క అసలు లక్ష్యం దెబ్బతినకుండా, అమాయకులు శిక్షించబడకుండా ఉండాలంటే, ప్రభుత్వం తక్షణమే ఒక సమగ్ర సమీక్షా కమిటీని ఏర్పాటు చేయాలని నిపుణులు కోరుతున్నారు. ఈ కమిటీ దేశవ్యాప్తంగా ఉన్న కేసుల తీర్పులను అధ్యయనం చేసి, చట్టాన్ని మరింత పటిష్టం చేయడానికి మరియు దుర్వినియోగాన్ని నిరోధించడానికి అవసరమైన సవరణలను సిఫార్సు చేయాలని సూచిస్తున్నారు.సమస్య తీవ్రత దృష్ట్యా, ఈ చట్ట సవరణల ప్రక్రియపై దేశం దృష్టి సారిస్తోంది.

# నాణ్యత ప్రమాణాలు పాటించండి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం నుంచి తాడేపల్లి నియోజకవర్గం పెంటపాడు మండలం కే పెంటపాడు మీదుగా వెస్ట్ విప్పర్రు వరకు 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన రహదారి పనులను శనివారం ఆయన పరిశీలించారు. రహదారి నిర్మాణానికి మంజూరైన నిధుల వివరాలను ఆయన అధికారులను అడిగారు.



రహదారి పనుల్లో మెరుగైన నాణ్యత ప్రమాణాలు పాటించితే ప్రజలకు చక్కటి రవాణా సౌకర్యం కల్పించడానికి అవకాశం కలుగుతుందన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి ఏ ఈ బి రవిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టోర్నమెంట్ కు శశి విద్యార్థి ఎంపిక

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎస్ కార్తీక్ జేఎన్టీయూ కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ ఫుట్బాల్ టోర్నమెంట్ ట్రయల్స్ లో ప్రతిభ కనబరిచి



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు కేరళకు చెందిన కాలికట్ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్ జోన్ నేషనల్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్బాల్ టోర్నమెంట్లో కార్తీక్ పాల్గొంటాడు. జాతీయస్థాయి పోటీలు ఎంపికైన కార్తీక్ ను శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్, డీన్స్, హెచ్ ఓ డి లు, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్లు బి.సత్యనారాయణ, ఎస్ వెంకటేశ్వర్ రావ్, టి ఉదయరాజు, ఎం విజయలక్ష్మి అభినందించారు.

# ఎమ్మిగనూరు లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోటి బతుకమ్మ ఆధ్వర్యంలో ఘన నివాళులు

అక్షర విజేత ఎమ్మిగనూరు
కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి యేసురాజు టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్న మరియు ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప ఆధ్వర్యంలో పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరి కోట బతుకమ్మ ఈ రోజున ఘన నివాళులు అర్పించి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముందుగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయనకు పూలమాల వేసి మౌనం పాటించిన తర్వాత ఆయన సేవలు కొనియాడుతూ ప్రపంచ మేధావి, మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి అలాగే గొప్ప సంఘసంస్కర్త




మరియు బడుగు బలహీనుల ఆశాజ్యోతి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 వ సంవత్సరం డిసెంబర్ 6వ తేదీ మరణించారు ఈ ప్రపంచ మేధావి మరణించినా కూడా ఆయన ఆశయాలు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా ఆయన భారతదేశంలో వీటి ద్వారా జీవిస్తున్నాడు, మన మధ్యలో బ్రతికి ఉన్నాడని చెప్పారు కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూబెన్,గోనెగండ్ల మండల అధ్యక్షులు దుగ్గెన్న మరియు సుమాల రమేష్,దుర్గన్న, ఆంద్రియస్ పాల్గొన్నారు మరియు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇబ్రహీంపట్నం ఇన్చార్జ్ సబ్ రిజిస్టార్ పై ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు

**-తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం.**

**-రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రిజిస్ట్రేషన్ స్టాంపులు, తెలంగాణ సచివాలయంలో ఫిర్యాదు.**

**-ఫిర్యాదులున్న ఫికర్ పడని ఇంచార్జి రిజిస్టర్ వైఖరి.**


ESTD: 2024 Regd No: 705/2024
భూముల పరిరక్షణ సమితి తెలంగాణ
BHOOMULA PARIRAKSHANA SAMITHI TELANGANA
Date: 04-12-2025
Case no:- WP/34891/2024





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నం ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ పై, రాష్ట్రస్థాయి కార్యాలయాల్లో పలు ఫిర్యాదులు ఏసీబీలో కూడా ఫిర్యాదులు ఉన్నట్టు మరో సారి చర్చనీయాంశంగా మారింది. ఇబ్రహీంపట్నం ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ కలెక్టర్ ఆదేశాలు లేకుండానే భూములు నిషేధిత జాబితాలోకి చేర్చింది. సమాచార హక్కు ద్వారా వివరాలు కోరగా తప్పుడు సమాచారం ఇచ్చింది ఫిర్యాదులు ఎన్ని ఉన్నా ఎలాంటి చింత లేకుండా ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ వైఖరి ఉంది. ఇబ్రహీంపట్నం ఇన్చార్జి సబ్ రిజిస్టర్ సోనీ అవినీతికి పాల్పడిదంటూ ఆమెపై ఫిర్యాదుచేశారు. ఆమెపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి కోశాధికారి మందలింగం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం, కమిషనర్ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ స్టాంపులు, జిల్లా కలెక్టర్ కి గురువారం ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, కుర్మిద్ద గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 332 ను గత సంవత్సరం 2024 డిసెంబర్ 06 న కోర్టు నుండి ఎలాంటి ఆదేశాలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక లక్షలాది రూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే విషయమై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా తప్పుడు సమాచారం ఇచ్చారు అని అన్నారు. గత కొంతకాలంగా ఇలాంటి ఆరోపణలు కూడా ఆమెపై ఉన్నాయి. ఆమెపై ఫిర్యాదులు చేసినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అందుకే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వేరువేరుగా ఫిర్యాదు చేశాను అని వెంటనే అధికారులు పూర్తి దర్యాప్తు చేసి అక్రమాలకు పాల్పడుతున్న ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మందలింగం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఏసీబీ దాడుల్లో వెలుగు చూస్తున్న విషయం అందరికీ తెలుసు.

# రాజ్యాధికార సాధనే అంబేద్కర్ కు నిజమైన నివాళి

**తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మైస రాములు**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక గజ్వేల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైస రాములు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్.డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి.మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి.మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత వర్గాలకు భూస్వాములకు విద్యావంతులకు మాత్రమే వర్తింపజేసే ఓటు హక్కును సమాజంలో ఉన్న చిట్టచివరి పేదవాడికి సైతం ఉండాలని ఓటు హక్కు సాధించిపెట్టిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు అనుభవిస్తున్న దళిత బహుజనులందరూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి మత గ్రంథాలను చదివి పాటించడం ద్వారా స్వర్గం నరకం వస్తుందో లేదో ఎవరికి తెలియదు కానీ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా ఆచరిస్తే మన తలరాతను మనమే మార్చుకోవడం కాకుండా దేశం యొక్క రోగతిని సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది.ఈ దిశలో దళిత బహుజన యువకులందరూ రాజ్యాధికార సాధన దిశగా పయనిస్తూ రాజ్యాధికారాన్ని సాధించిన రోజే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్టకూరి రాములు, మైసూర్ సామి, సంగపురం నర్సింలు, మన్నె కృష్ణ,కిష్టయ్య,నాగరాజు, కిష్టపురం యాదయ్య, ప్రజా సంఘాలు దళిత సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ మండలం పరిధిలోఉత్తులూరు గ్రామంలో శనివారం స్థానిక సంస్థలు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తులుర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నీరుడి శ్రావణి జూకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సంపతి సురేఖ మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జూకల్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు.

ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి అర్హులైన పేదవాడికి ప్రతి ప్రతి ఒక్క పథకం అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు



ప్రతి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందివ్వడం,500 లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు నాణ్యమైన చీరలు పంపిణీ కార్యక్రమంలో లాంటి అనేక పథకాలను కాంగ్రెస్ పార్టీ అందిస్తుంది.

గత పది సంవత్సరాల కాలం నుండి ఏ ఒక్కరికి కూడా ఒక్క నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందివ్వడం జరిగిందని రేషన్



కార్డులు మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మధుసూదన్ , నారాగౌడ్ ,రాజేందర్ గౌడ్,ఉత్తులూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,జూకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# ఎడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి..

ఎడ్లపాడు అక్షర విజేత

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి (మహా పరినిర్వాణ దివస్) ఎడ్లపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత దేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వం, స్వాతంత్ర్యం, సోదరభావం సూత్రాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.ఆయన బోధనలు ప్రతి పౌరుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి జాకీర్ హుస్సేన్,మండల సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.



# తెలుగుదేశం నాయకులు అంబేద్కర్‌కు ఘన నివాళి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- తెలంగాణ తెలుగుదేశం నాయకులు అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ తెలంగాణ తెలుగుదేశం పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు రావుల వీరేశం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కానపురం దాసు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పీఓ ఏపీఓ లకు గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలు...






అక్షరవిజేత మామడ: గ్రామ పంచాయితీ ఎన్నికలు సక్రమంగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడించారు.శనివారం మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. పిఓ, ఎపిఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ ఎస్టిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ చందు నాయక్ ముందస్తు హౌస్ అరెస్ట్...



అక్షర విజేత దేవరకొండ రూరల్

దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండలో పర్యటన సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ ఎస్వీఎస్ స్టేట్ ప్రెసిడెంట్ చందు నాయక్ జనసేన పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు జంగటి శివ అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్షిప్ విడుదల చేయాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి నక్కలగండి ఎస్ఎల్బిసి ప్రాజెక్టుని పూర్తి చేయాలి నక్కలగండి ప్రాజెక్టు సమీప వరదకు ముప్పైన గ్రామాలకు ఆదుకోవాలని దేవరకొండ జిల్లా చేయాలని తెలంగాణ రాష్ట్రంలో వివిధ సమస్యలను పరిష్కరించే విధంగా రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని ఉదయం 4 గంటలకే హౌస్ అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది మీ అరెస్టులకు భయపడేది లేదు ఎన్ని అరెస్టు చేసిన ఎన్ని కేసులు పెట్టినా మా ఉద్యమం ఆగదని జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిస్కార వినతి పత్రం...

అక్షర విజేత దేవరకొండ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ ఆధ్వర్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండకు వేంచేయుచున్న సందర్బంగా వారి పెండింగ్ సమస్యల పరిస్కారం కొరకు శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ద్వారా సమస్యల పరిస్కారం కొరకు వినతి పత్రము ఈ రోజు క్యాంపు కార్యాలయం వద్ద అందజేయడం జరిగినది. ఈ సందర్బంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి అందజేసి సమస్యల పరిస్కారమునకు ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, షరీఫ్,తాడూరు సత్యనారాయణ, నక్క వెంకటనారాయణ, అప్పం వీరయ్య, పెసర వెంకన్న తదితరులు పాలుగోన్నారు.



# సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అక్రమ ముందస్తు అరెస్ట్.....

అక్షర విజేత దేవరకొండ రూరల్

దేవరకొండ పట్టణంలో హనుమాన్ నగర్ లో ఉన్నటువంటి శనివారం ఉదయకాల సమయంలో సుమారుగా 8గంటల 30 నిమిషాల ప్రాంతంలో దేవరకొండ పోలీసులు సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గృహానికి వచ్చి అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు శనివారం పట్టణంలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉండగా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి దేవరకొండ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లినారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అక్రమ ముందస్తు అరెస్టులు సరైనవి కావని అన్నారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వక ఎన్నికలకు పోయిన సందర్భంలో ముఖ్యమంత్రి సభను అడ్డుకుంటారని ఉద్దేశంతో అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాలను అణిచివేయడం అనేది కాదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎన్నికలు వాయిదా వేసి రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు జరపాలని లేని పక్షంలో ఉద్యమాల ఉధృతం చేసి రిజర్వేషన్లు సాధించుకునే వరకు పోరాటం చేస్తాం అని తెలిపారు వీరితో పాటు పెరిగేటి శ్రీనివాసాచారి, భీమగోని శివ గౌడ్ ఉన్నారు.



# 63వ హోమ్ గార్డ్స్ రైసింగ్ డే పరేడ్‌లో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 63వ హోమ్ గార్డ్స్ రైసింగ్ డే పరేడ్‌లో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోమ్ గార్డ్స్ సిబ్బందికి రైసింగ్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. హోమ్ గార్డ్స్ వ్యవస్థ 1946లో ముంబై వరద విపత్తులో కీలక సహాయక చర్యల్లో పాల్గొనడం ద్వారా ప్రారంభమై, అప్పటి నుంచి దేశవ్యాప్తంగా శాంతి-భద్రతల పరిరక్షణలో విశిష్టమైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో ప్రస్తుతం 142 మంది హోమ్ గార్డ్స్ సిబ్బంది వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతలు, కమ్యూనిటీ పోలీసింగ్, పండుగల బందోబస్తు, ఎన్నికల సమయంలో భద్రతా బాధ్యతలు వంటి కీలక రంగాల్లో హోమ్ గార్డ్స్ పాత్ర అపూర్వమని ఎస్పీ ప్రశంసించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోమ్ గార్డ్స్ సిబ్బందికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాలను ఎస్పీ వివరించారు. డ్యూటీ అలౌన్సు రూ.921 నుండి రూ.1000కు పెంచినట్లు, ట్రాఫిక్‌లో పనిచేసే సిబ్బందికి అదనంగా 30% అలౌన్సు అందుతున్నట్లు తెలిపారు. పరేడ్ అలౌన్సును రూ.100 నుండి రూ.200కు పెంచడం జరిగిందని



వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం విధి నిర్వహణలో మరణించిన శివరాం, మహేందర్ కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పోలీస్ శాఖ తరపున సాయం అందించినట్లు చెప్పారు. వర్షాకాలం, శీతాకాలాల్లో సిబ్బంది సౌకర్యార్థం వూలెన్ జాకెట్లు, రెయిన్‌కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. హోమ్ గార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన సిబ్బందికి ఎస్పీ బహుమతులు ప్రదానం




చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందిని ప్రశంసిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, నరేందర్ గౌడ్, ప్రసన్న కుమార్, రంగా నాయక్ సీఐ లు, జర్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మహేష్, కృష్ణ మూర్తి, శైలేందర్, రామకృష్ణ, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యర్థుల విమర్శలు వాళ్ల నైతికతకే వదిలేస్తున్నా

## -పేట సర్పంచ్ అభ్యర్థి అసూరి చంద్ర మురళి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:పెద్ద శంకరంపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి అసూరి చంద్ర మురళి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యర్థుల విమర్శలు వాళ్ల నైతికతకే వదిలేస్తున్నామని పెద్ద శంకరంపేట గ్రామ ప్రజలు మంచి చెడు తెలిసిన వారిని అన్నారు.. సర్పంచ్ ఎన్నికల్లో మాకు వస్తున్న మద్దతును తట్టుకోలేక తప్పుడు ప్రచారాలకు తెరతీసారని విమర్శించారు.. ఎన్నికల్లో శంకరంపేట ప్రధాన సమస్య అయినటువంటి మురికి కాలువల నిర్మాణం, నాణ్యమైన సిసి రోడ్ల నిర్మాణంతోపాటు వీధి దీపాల నిర్వహణ గ్రామ పరిశుభ్రతకు తమ ప్రధాన అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.. గ్రామ అభివృద్ధి పట్ల తన దృఢనిబద్ధతను తెలియజేస్తూ " ప్రజల డబ్బు ప్రజల అవసరాలకే వినియోగం కావాలి, గ్రామపంచాయతీ నిధులు గ్రామం కొరకే ఖర్చు కావాలి అనే నినాదంతో అవినీతి రహిత పాలన అందించేందుకు దృఢ సంకల్పంతో ఎంపీ సురేష్ సెట్ కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ తరపున బరిలో ఉన్న వార్డు మెంబర్లతో పాటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో





గెలిపిస్తారని పెద్ద శంకరంపేట ప్రజలపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు..

# అంబేద్కర్ భారత రాజ్యాంగం స్ఫూర్తి వల్లనే నేను కౌన్సిలర్‌ను అయ్యాను.

## -తుర్కయంజాల్ మాజీ కౌన్సిలర్, అంబేద్కర్ విగ్రహ దాత కౌశిక ఐలయ్య.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఇందిరమ్మ కాలనీ కమ్మగూడ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కమాన్ దగ్గరలోని స్వామి వివేకానంద చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జైభీమ్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 22వ వార్డు మాజీ కౌన్సిలర్, అంబేద్కర్ విగ్రహ దాత కౌశిక ఐలయ్య హాజరై అంబేద్కర్ ఆశయాలను కొనియాడినారు. అంబేద్కర్ జీవితమంతా బడుగు బలహీన వర్గాల కోసం, దేశ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం స్ఫూర్తి వల్లనే నేను కౌన్సిలర్ ను కాగలిగనని, ఆయన అంబేద్కర్ ని స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు పల్లె రాజు, ఇంద్రమ్మ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలు జాజుల, జై భీమ్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు నల్లవెల్లి వెంకటేష్, ఉపాధ్యక్షులు మద్దెల కృష్ణ, సంఘం మాజీ ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీను, జైభీమ్ యువజన సంఘం కోశాధికారి బచ్చగల నాగరాజు, ఆరికంటి బక్కయ్య, మోహన్, అందుగుల వెంకటేష్, ఇంద్రమ్మ




కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలు జాజుల, ఇంద్రమ్మ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు పెద్దలు, హన్మంత్ గౌడ్, ఎండి షఫీ, ప్రవీణ్, హనుమంత్ రెడ్డి, లక్ష్మణ్, ఉపేందర్, పోలే శ్రీకాంత్, నాయిని మహేష్, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సంబంధించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - రంగారెడ్డి జిల్లా అదనపు న్యాయమూర్తి జి.ప్రవీణ్ కుమార్.

## -ఇబ్రహీంపట్నం భవిత కేంద్రంలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం భవిత కేంద్రంలో మండల విద్యాధికారి హీర్య నాయక్ అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అదనపు న్యాయమూర్తి జి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం నేను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ దివ్యాంగ పిల్లలకు సంబంధించి 2016 చట్టం ప్రకారం లీగల్ సెల్ కూడా సపోర్ట్ చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ అందిస్తున్నటువంటి దివ్యాంగులకు సంబంధించిన పథకాలను వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ దివ్యాంగులు భగవంతునితో సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ఎన్జీవో వ్యవస్థాపకురాలు రోజి మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు ఉన్నటువంటి కుటుంబాలు లక్ష్మీదేవితో సమానమని తెలిపారు. అనధికారికంగా మా ఎన్జీవో తరఫున భవిత కేంద్రానికి ఎటువంటి సహాయం అయినా చేయడానికి ముందుంటామని తెలిపారు. జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ బత్తిని వెంకటేశ మాట్లాడుతూ ప్రభుత్వం భవిత కేంద్రాల్లో అన్ని రకాల వసతులతో దివ్యాంగులకు విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వము దివ్యాంగుల కోసము పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆటల పోటీలు పెట్టడం జరిగింది. అందులో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, మండల పిఆర్టియు అధ్యక్షులు డాక్టర్ పరకాల పరమేష్, సీనియర్ న్యాయవాది ముద్దం వెంకటేశం యాదవ్, ప్రత్యేక ఉపాధ్యాయులు ఐ ఈ



ఆర్ పి రమేష్, దీప్తి ఎం ఆర్ సి సిబ్బంది శేషు, సంపత్, అశోక్ అమీనా, భవిత కేంద్ర ఆయా యూసుఫ్బి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుకగా తమను గెలిపించాలంటున్న తిగుల్ 8వ వార్డు మెంబర్ కరుణాకర్

## -గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అంటున్నా కరుణాకర్

అక్షర విజేత గజ్వేల్ :
ప్రశ్నించే గొంతుకకు ప్రాధాన్యత ఇచ్చి తీగులు ఎనిమిదవ వార్డు మెంబర్ గా తమను గెలిపించవలసినదిగా పనకంటి కరుణాకర్ వార్డు ప్రజలను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తిగుల్ గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యుడుగా కరుణాకర్ పోటీలో ఉన్నారు. గ్రామంలో ఎక్కువమంది పోటీ చేసిన వార్డు కూడా ఇదే అయ్యేసరికి వార్డు ప్రజలు చివరి ప్రలోభాలకు లొంగకుండా గౌను గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజాసేవలో



మీతో నా ప్రయాణం మరింత వెలుగులు నింపాలని ఆశిస్తున్నాను అంటూ ఆశ భావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి యే లక్ష్యంగా, వార్డులో ఎలాంటి సమస్య వచ్చిన ఎల్లవేళలా పిలిస్తే పలికేలా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈసారి వార్డులో యువతకు ప్రాధాన్యత ఇచ్చి గెలిపించవలసినదిగా కోరారు.

# అంబేద్కర్ సేవా సంఘం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
అంబేద్కర్ సేవా సంఘం ఇబ్రహీంపట్నం మాదరి శివకుమార్ అధ్యక్షతన శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారత దేశ ప్రథమ న్యాయశాఖ మంత్రి, కార్మిక హక్కుల ప్రదాత, స్త్రీ జనోద్ధరకుడు, ఈదేశ భాగ్య



విధాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ మహా పరిణిర్వాన్ దివస్ సందర్భంగా ఆ మహనీయునికి అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు.

# గ్రామ అభివృద్ధి కోసం సేవకుడిగా పని చేస్తా

## -ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి సుమలత మహేష్

అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాసి సుమలత మహేష్ పోటీలో ఉన్నారు. శనివారం పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దుబ్బాసి సుమలత మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు



వచ్చానని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## -సర్పంచ్ అభ్యర్థి కొండ బాలకృష్ణ

అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొండ బాలకృష్ణ పోటీలో ఉన్నారు. శనివారం నాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తు పై ఓటు వేయాలని, గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. చేబర్తి గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తానని, గ్రామానికి




ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామస్తుల సమక్షంలో చర్చించి ఏ పనులకు కేటాయించాలో నిర్ణయం తీసుకుంటానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. చేబర్తి గ్రామస్తులు అందరూ ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు పై ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన.. స్వర్ణ విజయ చంద్ర

అక్షర విజేత ఎర్రుపాలెం: ఎర్రుపాలెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ప్రత్యేక అధికారి విజయ చంద్ర అకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల జీవిత లక్ష్యాన్ని గురించి ఉన్నత చదువులు గురించి తగుచూచనలు చేశారు. అనంతరం ఎంఈఓ మురళీమోహన్రావు తో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, విద్యార్థుల హాజరు పట్టిని తనిఖీ చేశారు .అలాగే స్టాక్ రిజిస్టర్ స్టాక్ ను పరిశీలించి ప్రతిరోజు రిజిస్టర్ లో తప్పనిసరిగా స్టాకు నమోదుచేయాలని ఎస్ ఓ సరితకు సూచించారు. తదుపరి విద్యార్థులతో కలిసి సహా పంతి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యాలయం సమస్యల గురించి అడిగి తెలుసుకుని ఇట్టి సమస్యలను జిల్లా కలెక్టర్కు తెలిపి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునియులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి- ఎబివిపి

అక్షర విజేత:హుస్నాబాద్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యం లో అంబేద్కర్ వర్ధంతి నీ పురస్కరించుకుని ఎబివిపి హుస్నాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను ఎదుర్కొని అవమానాలను తట్టుకొని తన కటోర శ్రమతో సమాజంలో ఒక గొప్ప స్థానాన్ని అదిరోహించిన గొప్ప వ్యక్తి. ఆ తరువాత సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపడానికి. సమానత్వాన్ని నెలకొల్పడానికి ఎంతో కృషి చేశారు.అట్లాగే కులమత బేధాలు లేకుండా లింగ భేదాలు లేకుండా సమాజమంతా ఒక్కటే అని చాటి చెప్పినటువంటి ఆ మహానీయుడు వర్ధంతి రోజు సామాజిక సమరత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మనమంతా కూడా ఆ మహానీయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ని కొంతమంది ఒకే కులానికి ఒకే మతానికి చెందిన వాడిగా చిత్రీకరిస్తూ అంబేద్కర్ స్థాయిని తగ్గించే కుట్రలు చేస్తున్నారు. కానీ అంబేద్కర్ ఒక కులానికో,మతానికో చెందినవాడు కాకుండా అంబేద్కర్ భారతదేశంలో ఒక సంపద, అంబేద్కర్ భారతదేశ యొక్క గౌరవం కాబట్టి భారతదేశంలో ఉన్నటువంటి అందరు కూడా అంబేద్కర్ ని గౌరవిస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 77 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం అయినటువంటి ఏబీవీపీ కులాలకులను కడిగేద్దాం అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం అనే



నినాదంతో ఈ దేశంలో సమానత్వం కోసం పనిచేస్తుంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర కార్యవర్గ సభ్యుడు సంతోష్,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కార్యదర్శి అభిలాష్, కళాశాల సంయుక్త కార్యదర్శి అఖిల్, కార్యకర్తలు అజయ్,సురేష్,వెంకటేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా పోస్టులపై హెచ్చరిక ఎన్నికల ప్రవర్తన నియమాలు పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:సర్పంచ్ ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలోవిద్వేషపూరిత పోస్టులురెండు వర్గాలు/కులాలు/మతాల మధ్య గొడవలకు దారి తీసే పోస్టులుతప్పుడు వార్తలు, అపవాదులుఅభ్యర్థులపై అసత్య ప్రచారంపెట్టడం భారతీయ న్యాయ సాహిత్యం బి ఎన్ ఎస్ ప్రకారం కఠిన నేరం.ఇలాంటి పోస్టులు పెట్టిన వారికి క్రింది సెక్షన్ల కింద కేసులు నమోదు అవుతాయి:బి ఎన్ ఎస్ సెక్షన్ 196 రెండు వర్గాల మధ్య విద్వేషం రేపడం (35 సంవత్సరాల జైలు శిక్ష)బి ఎన్ ఎస్ సెక్షన్ 353(2) శాంతి భద్రతకు భంగం కలిగించే వదంతులు/పోస్టులు (3 సంవత్సరాల జైలు శిక్ష)ఐటి యాక్ట్ సెక్షన్ 67 సోషల్ మీడియాలో అసభ్య/అపవాద కంటెంట్ (జైలు ం జరిమానా)ఆర్ పి యాక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమాల ఉల్లంఘన (క్రిమినల్ కేసు)విద్వేష పోస్టులు పెట్టిన వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.ప్రజలు ఎవరూ ఇటువంటి పోస్టులు పెట్టవద్దని, వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి.ఏవైనా సమస్యలు గమనిస్తే వెంటనే డయల్-100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి.

# గంజాయి విక్రయిస్తున్నవ్యక్తి అరెస్ట్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగర శివారులో ని ఖానాపూర్ చౌరస్తా వద్ద బీహార్ కి చెందిన రాంనాథ్ మెహతా అనే వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు మూడో టౌన్ ఎస్సై హరిబాబు అరెస్ట్ చేశారు. అతని వద్ద 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొన్నారు. అక్కడే గంజాయి సేవించిన ఏడుగురిని పట్టుకొని, వారికి టెస్ట్ చేయగా పాజిటివ్ గా వచ్చింది.గంజాయి అమ్మే వ్యక్తి పై గంజాయి తాగిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు.

# 12వ వార్డు అభ్యర్థి బరిలో చెక్కల వరలక్ష్మి స్వామి

**సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్ ఆశీర్వదించి ఆదరించండి,సేవకుడిగా పని చేస్తాం**



అక్షర విజేత గజ్వేల్:

లసిద్ధిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ 12వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెక్కల వరలక్ష్మి స్వామి,సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్ తో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చెక్కల స్వామి మాట్లాడుతూ పాములపర్తి గ్రామ 12వ వార్డు ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించాలని నాకు కేటాయించిన గౌను గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుకుంటూ అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుబ్బాసి భవాని బాలకిషన్ కు గ్రామస్తులు అందరూ ఓటు వేసి అఖండ విజయం అందించాలని అభ్యర్థించారు.గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అని, ప్రజా సమస్యలు తీర్చి ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బేతి నరేందర్ రెడ్డి,పిట్ల మహేష్,చెక్కల చంద్రం,కుమ్మరి కర్ణాకర్,చిన్న బోయిన లక్ష్మణ్,చెక్కల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# నాయకుడిలా కాదు గ్రామ సేవకుడిగా పనిచేస్తా -సర్పంచ్ అభ్యర్థి లింగని మల్లేష్



అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లింగని మల్లేష్ పోటీలో ఉన్నారు.వారు శనివారం నాడు చేబర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ లేడీస్ పర్సు గుర్తు పై ఓటు వేయాలని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎల్లపుడు గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం,సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని,అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను అన్నింటిని పూర్తి చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా,ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని యువతకు ఒక్క అవకాశం ఇచ్చి తనని గెలిపించాలని కోరారు

# ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత

## -పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహణ ప్రజల బాధ్యత అని శాంతి భద్రతల పరిరక్షణ పోలీసులు బాధ్యత అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో, నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఎన్నికల భద్రత , శాంతి భద్రతా చర్యలు , పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు , సలహాలు అధికారులు తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని , ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు , మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ , నాకాబందీ , ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలి తెలిపారు. ఎస్.హెచ్.ఓలు , వీ.పీ.వో(విలేజ్ పోలీస్ ఆఫీసర్) లు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధంగా చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రతి సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించాలని, అట్టి సమాచారం ఎప్పటికప్పుడు తమ పై అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వివాదాస్పద కేసులో, అలాగే ఇతర కేసులు నమోదైన రౌడీ షీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ తో పాటు అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వా రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, డీ.సీ.ఆర్‌బీ ఇన్స్పెక్టర్ రమేష్ , అంజయ్య, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీ వీరయ్య , కమ్యూనికేషన్ సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# రోళ్లవాగు ప్రాజెక్ట్ కి త్వరగా అనుమతులు ఇప్పించండి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో గల రోళ్ల వాగు ప్రాజెక్ట్ కి సంబంధించిన అనుమతుల త్వరగా ఇప్పించాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ని, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి కోరారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఈఅనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ని కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయన్ను కలిసి విన్నవించారు. జగిత్యాల అర్బన్ మండలంలో అర్బన్ ఫారెస్ట్ ల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నగర్ వన్ యోజన పథకం కింద రెండు కోట్లు మంజూరు చేసిందని, ఇందులో ఇదివరకే 1.4 కోట్ల రూపాయలు విడుదల కాగా, రూ. 60 లక్షలు విడుదల కావలసి ఉందని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. సమస్యలను త్వరతగతిన పరిష్కరించి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్, కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత గజ్వేల్ :భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ అభ్యర్థి లలిత రాజు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత వర్గాలకు భూస్వాములకు విద్యావంతులకు మాత్రమే వర్తింపజేసే ఓటు హక్కును సమాజంలో ఉన్న చిట్టచివరి పేదవాడికి సైతం ఉండాలని ఓటు హక్కు సాధించిపెట్టిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈరోజు రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు అనుభవిస్తున్న దళిత బహుజనులందరూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదనిఅన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురు మల్లేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రామిరెడ్డి మాజీ ఎంపిటిసి చైతన్య శంకర్ రెడ్డి రమేష్ గుప్తా కిషోర్ రెడ్డి భాస్కర్ ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:శనివారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాందేడ్ దుర్గయ్య ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ లు పీకే అనంత రావు, శ్రీశైలం, ముదిరాజు సంఘం మండల అధ్యక్షుడు పల్లెబోయిన పున్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు నాందేడ్ శంకరయ్య, సంగమేష్, వార్డు మెంబర్ నాందేడ్ కిష్టయ్య, కిషన్, డాక్టర్ సాయిలు, మహేష్, సాయిలు పేపర్ అజెన్సీ, రమేష్, సాయిలు, సన్నీ,చంద్రయ్య, బేతయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సాయి ఈశ్వర చారి బలిదానం వృథా పోదు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బీసీల రిజర్వేషనన్ల సాధన కోసం అమరుడైన సాయి ఈశ్వరచారి మృతికి నిరసనగా బీసీ నాయకులు శనివారం నగరంలో నిరసన తెలిపారు. నగరంలోని హనుమాన్ జంక్షన్ విగ్రహాల పార్కులో గల పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం జిల్లా నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. 56% ఉన్న బీసీలకు ఈ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూస్తే కొందరు అగ్రవర్ణాల వారు అడ్డుకున్నారని ఆరోపించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసాన్ని తట్టుకోలేక సాయి ఈశ్వర చారి పెట్రోల్ పోసుకొని ఆత్మహుతి చేసుకోవడం తీవ్రంగా కలిచి వేసిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. సాయి ఈశ్వర చారి బలిదానం వృథా పోదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మరియు ఇప్పుడు బీసీ ఉద్యమంలో మొదటగా ఆత్మార్పణ చేసింది విశ్వబ్రాహ్మణులేనని, నాటి తెలంగాణ స్పూర్తితో నేటి బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సత్య ప్రకాష్ అన్నారు. ప్రభుత్వాలు దిగివచ్చి మేమెంతో మాకెంత వాటా ఇచ్చేవరకు బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్ అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, కరిపే రవీందర్, సత్య ప్రకాష్, బగ్గలి అజయ్, శ్రీనివాస్, చంద్రకాంత్, సదానంద్, సురేందర్, గంగాధర్, గోపాలకృష్ణ, నగేష్, దయానంద్, వెంకటేష్, లక్ష్మణాచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్

## - ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పూర్తితో నరేంద్రమోడి పరిపాలన కొనసాగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , బిజెపి జిల్లాఅధ్యక్షుడు కులాచారీ దినేష్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ? ఆ కాలంలో అణగారిన వర్గాల కోసం అదేవిదంగా సమాన న్యాయం,సమానమైన హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ రోజు ఆయన స్పూర్తితో నరేంద్ర మోడీ పరిపాలనకొనసాగుతోందని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా నరేంద్ర మోదీ



ఆయన జయంతి రోజున రాజ్యాంగదినం గా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన జ్ఞాపకార్థం ఆయన పుట్టినప్పటి నుంచి ఆయనచివరి రోజుల వరకు పంచ తీర్థాలు నిర్మించి ఆయన నివసించిన ప్రదేశం ఆయన చదువుకున్నప్రదేశం మొట్టమొదటిసారి ఆయన అడుగుజాడల్లో ఆయన స్పూర్తిగా ఈ రోజు నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతోంది అని తెలిపారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తు తరాలయువత ఆయన ఆశయ సాధన కోసం ముందుకు కదలాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి నాగొల్లలక్ష్మీనారాయణ , బిజెపి జిల్లా కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివ, బిజెపి మాజీ కార్పొరేటర్ బట్టు రాఘవేంధర్,ఎస్సీ మోర్చా నాయకులు గణపతి, రాజు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కొరకు ఎంతో కృషి చేశారు

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ భవన్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా జిల్లా ,నగరకాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం పులాంగ్ లోని అంబేద్కర్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలిరామకృష్ణ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనం,కుల వివక్ష నిర్మూలన కొరకు ఎంతో కృషి చేసిన వ్యక్తి అన్నారు. దేశంలో అన్నిమతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాల సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాకసార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్నిరూపొందించారు అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక కూడా విద్య, న్యాయం ,సామాజికఅభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పోరాడే ప్రజలకు స్వేచ,స్వాతంత్రపు హక్కులు కల్పించారు అని గుర్తుచేశారు. కానీ దానిని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానిస్తుంది. ప్రజలకు ఆయనఇచ్చిన హక్కులను కాలారాస్తుంది అని ఆరోపించారు. అంబేద్కర్ నిపేరును కనుమరుగు చేసే విధంగా బీజేపీ ప్రయత్నిస్తుంది. కానీ కాంగ్రెస్పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని కాపాడుతూ సంవిధాన బచావోకారక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. రాజ్యాంగాన్ని,రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన హక్కులను కాపాడటంకాంగ్రెస్ పార్టీ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అరికెలనర్సారెడ్డి, నూడ చైర్మన్ కేశ వేణు,డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి,గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి,సీనియర్ నాయకులు భక్తవత్సలం,సీనియర్ఉపాధ్యక్షుడు మీసాల సుధాకర్ రావు,రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధానకార్యదర్శి వేణు రాజ్,సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, ఓబీసీఅధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, ఏఐసీసీ అసెంబ్లీ కో ఆర్డినేటర్ కాపుకర్ గన్ రాజ్,నగర మహిళాఅధ్యక్షురాలు రేవతి,సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పోల ఉష,చంద్రకళ, విజయ రాణితదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వల్ల మాతాశిశు మరణాలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు

**-. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టీకరణ**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రసవాల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎక్కడ కూడా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాదికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై ఒక్కో సంఘటన వారీగా కలెక్టర్ సవివరంగా విచారణ జరిపారు. ఏ ఆసుపత్రిలో సంఘటన చోటుచేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ, వైద్య సేవలలో ఏమైనా నిర్లక్ష్యం జరిగిందా అని అన్ని వివరాలు ఆరా తీస్తూ, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను సైతం విచారించి, వాస్తవం ఏమిటి అన్నది నిర్ధారించుకున్నారు. మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని, నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండే వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వలస కార్మికుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వైద్య సేవల విషయంలో వారికి తగిన సూచనలు చేస్తూ, సకాలంలో చికిత్సలు పొందేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి, నర్సింగ్ హోంలలో కూడా తప్పనిసరిగా నిపుణులైన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వైద్య పరీక్షలు, చికిత్సలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత, బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు. అనంతరం గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్



కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారితో పాటు, అందుకు సహకరించిన వారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల నివారణ కోసం ఉద్దేశించిన చట్టాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. కాగా, ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ, రెన్యువల్ చేసే సమయంలో పార్కింగ్, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా అన్నది పక్కాగా పరిశీలించాలని సూచించారు. బయో మెడికల్ వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా నిబంధనలకు అనుగుణంగా ధ్వంసం చేసేలా చూడాలన్నారు. సమావేశాలలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్వేత, కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, స్వంచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘన నివాళులర్పించిన వైయస్సార్సీపి బుట్ట శివ నీలకంఠ మరియు నజీర్ అహ్మద్ మధుబాబు

అక్షర విజేత ఎమ్మిగనూరు
శిల్పా ఎస్టేట్‌లోని బుట్టా రేణుక కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం, అంబేద్కర్ విగ్రహం వరకు విశాల బైక్ ర్యాలీ రూపంలో కొనసాగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకొని నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.ప్రజాస్వామ్య నిర్మాణంలో అంబేద్కర్ గారి పాత్రను స్మరించుకుంటూ ఆయన బోధనలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గమే దేశానికి పునాది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే సంకల్పంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను చేరువ చేసిందని పేర్కొన్నారు. ఇది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వ దృక్పథానికి నిజమైన ప్రతిబింబమని అన్నారు.అంబేద్కర్ కలలుగన్న విద్యా సాధికారత దిశగా గత జగన్ ప్రభుత్వం అమలు చేసిన “జగనన్న విద్యా దీవెన”, “జగనన్న వసతి దీవెన”, “నాడు%-%నేడు పాఠశాలల అభివృద్ధి కార్యక్రమం” వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తును వెలుగులోనికి తీసుకొస్తున్నాయని నాయకులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం అంబేద్కర్ చూపిన దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని అభినందించారు.మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన “చేయూత” వంటి పథకాలు, సొంత ఆదాయ మార్గాలను పెంచేందుకు స్వయం సహాయక సంఘాలకు సరళమైన రుణాల అందుబాటు, మహిళలకు గౌరవం%-%అవకాశాలు కల్పించే సంక్షేమ కార్యక్రమాలు అన్ని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళు_న్నాయని వ్యాఖ్యానించారు. నవరత్నాల వాల ద్వారా పేదలకు ఉచిత గృహాలు కేటాయించడం, జగనన్న కాలనీలు ఏర్పాటు చేయడం ద్వారా వేలాది నిరుపేద కుటుంబాలకు గృహసౌభాగ్యం అందించారని నాయకులు ప్రశంసించారు.ఇది అంబేద్కర్ సామాజిక పునర్నిర్మాణ సిద్ధాంతాల అమలుకు ఉత్తమ ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.అలాగే అనేక వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డులు, సంస్థలు ఏర్పాటు చేసి ఆ వర్గాలకు విడిగా నిధులు కేటాయించడం, విద్య%-%ఉద్యోగార్ధ అవకాశాల్లో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ బుట్టా శివ నీలకంఠ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండలాల నాయకులు, కార్యకర్తలు,పార్టీ వివిధ విభాగాల మరియు అనుబంధ విభాగాల, ఎస్సీ,ఎస్టీ,బీసీ విభాగాల నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాల సేకరణలో నిజామాబాద్ జిల్లా ముందంజ

**- అభినందించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**- గవర్నర్ చేతుల మీదుగా ట్రోఫీ బహూకరణ**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాల సేకరణలో నిజామాబాద్ జిల్లా గడిచిన పదేళ్లలో ఏకంగా ఏడు సార్లు ముందంజలో నిలిచి రికార్డు సృష్టించింది. ఈ ఏడాది సైనిక సంక్షేమ నిధికి అత్యధిక విరాళాలు సేకరించిన సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ కు ట్రోఫీ బహూకరించారు. శనివారం సాయంత్రం సైనిక సంక్షేమ అధికారి, ఇతర సిబ్బంది సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని కలువగా, కలెక్టర్ వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది మరింత పెద్ద మొత్తంలో సైనిక సంక్షేమ నిధికి విరాళాలు సేకరించాలని సూచించారు. గా, తెలంగాణ ఆవిర్భావం అనంతరం 2015వ సంవత్సరం నుండి రాష్ట్రంలో సాయుధ దళాల పతాక దినోత్సవ విరాళాలను అత్యధిక స్థాయిలో సేకరించిన జిల్లాకు ఏటేటా ట్రోఫీలు అందిస్తున్నారని ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ల తోడ్పాటుతో నిజామాబాద్ జిల్లా వరుసగా 2015 నుండి 2019 వరకు ఐదేళ్ల పాటు విరాళాల సేకరణలో ముందంజలో నిలిచి, ట్రోఫీలు అందుకుందని తెలిపారు. అలాగే, 2023లో, తాజాగా ఈ ఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచి పదేళ్లలో ఏడు పర్యాయాలు నిజామాబాద్ జిల్లా ట్రోఫీని దక్కించుకున్నదని తెలిపారు. విరాళాల సేకరణలో జిల్లాను ముందంజలో నిలిపేందుకు తోడ్పాటును అందించిన వారందరికీ సైనిక సంక్షేమ అధికారి రవీందర్ కృతజ్ఞతలు ప్రకటించారు.

# హెూంగార్డులు సేవలు వెలకట్టలేనివి

**-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : హెూంగార్డు అంటే కేవలం ఒక విభాగం కాదు అది సమాజ సేవకు, శాంతి భద్రతలకు ఒక దృఢమైన మద్దతు. మన దేశ సరిహద్దుల్లో సైన్యం తో పాటు మన రాష్ట్రం లోపల పోలీసులు ,ఇతర విపత్తు నిర్వహణ సంస్థలతో కలిసి చేస్తున్న సేవలు వెలకట్టలేనిది అని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. 63వ హెూమ్ గార్డ్ రైసింగ్ డే కార్యక్రమం పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హజరయ్యారు. ఉదయం హెూమ్ గార్డ్ పరేడు కార్యక్రమం గౌరవ వందనం స్వీకరించిన, పరేడ్ కార్యక్రమం వీక్షించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ సేవలో నిరంతరం శ్రమిస్తున్న ప్రతి హెూం గార్డు సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 1946 డిసెంబర్ 6 న ముంబై లో హెూమ్ గార్డ్స్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి సేవలు శాంతి భద్రతలకు, ప్రకృతి విపత్తులు, రవాణా , ట్రాఫిక్ నిర్వహణ “ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వీరి పాత్ర అసాధారణమైనది అన్నారు. గతంలో ఎన్నికల బందోబస్తు. పండుగల నిర్వహణలో, కోవిడ్-19 పరిస్థితిలో వీరి కృషి అనితర సాధ్యం అని పొగిడారు. హెూంగార్డులకు మెడికల్ గ్రాంట్ రూ 10,000 చొప్పున 6 గురు మంజూరు చేయబడిందని, కరోనా సమయంలో 131 మందికి రూ. 5,000చొప్పున ఇవ్వడం జరిగిందని, రోజువారి భత్యం రూ. 921 నుంచి రూ. 1000/- పెంచబడిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సౌకర్యం, డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ స్కీమ్ అందించే ప్రస్తావన కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని, వీరి సంక్షేమ చర్యలలో భాగంగా హెచ్.డి.ఎఫ్.సి మరియు ఆక్సిస్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో వైద్య బీమా సౌకర్యం (రూ 33,00,000 వైద్య బీమా కవరేజీ ) కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఈ మధ్య కాలంలో విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన 20 మంది హెూమ్ గార్డ్స్ కు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. వెల్నెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన హెల్త్ కార్డు కూడా సిబ్బంది అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ (హెూమ్ గార్డ్స్ ), శేఖర్ బాబు (ఎమ్.టి.ఓ), శ్రీనివాస (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్ ). ఆర్.ఎస్.ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాల్యవివాహాలను అరికట్టడంలో మత పెద్దలు కీలకపాత్ర పోషించాలి

**-పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బాల్య వివాహాలను అరికట్టడంలో మత పెద్దలు కీలకపాత్ర పోషించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు.జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో %-% బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా మహిళా-శిశు%-%వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఎస్.కె. రసూల్ బీ నేతృత్వంలో బాల్యవివాహాల నిర్మూలనపై అన్ని మత పెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విచ్చేసి మాట్లాడుతూ పిల్లల వయస్సు నిర్ధారణలో తప్పుడు ఆధార్, పాన్ కార్డులు సమర్పించే ఘటనలు పెరుగుతున్నాయని, బాల్యవివాహ నిషేధ చట్టం %-% 2006 ప్రకారం కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని మత పెద్దలు గుర్తించి సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం రసూల్ బీ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనలో మహిళా%-%శిశు సంక్షేమ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడంలో మత పెద్దల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఏ ఆర్ కే ఎడ్యుకేషన్ సొసైటీ సునీత మేడం గారు బాల్య వివాహాల నిర్మూలన పై మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఉమెన్ కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, డీఎండబ్ల్యూవో కృష్ణవేణి, ఎండోమెంట్స్ శాఖ ఈవో, ఏఆర్ కె ఎడ్యుకేషన్ సొసైటీ నుండి సునీత, ప్రాజెక్ట్ సీడీపీవో సూపర్ వైజర్లు, ఐసీపీఎస్ చైల్డ్ లైన్ యూనిట్, సఖి టీం, పోషణ అభియాన్ టీం తదితరులు పాల్గొన్నారు.



విజేత



# ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి



సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు తిన్న తర్వాత తాగడానికి నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులే స్వయంగా నీళ్లు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఉంది. విద్యార్థులకు వాష్రూమ్స్ లేక విద్యార్థులు బయటకు వెళుతున్న పరిస్థితి ఉందన్నారు.కాబట్టి విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐటిఐ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేక విద్యార్థులు రూమ్ రెంటుకు తీసుకొని రూమ్ రెంట్ కట్టలేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఐటిఐ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి కేటాయించాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.వి.ఎల్.ఎన్ రెడ్డి, మోయిజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### -: గ్రామ అభివృద్దే తమ ఏకైక ధ్యేయం- సర్పంచ్ అభ్యర్థి లావణ్య- కృష్ణారెడ్డి






పుల్కల్ (ప్రతినిధి)

ఈనెల 14న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుల్కల్ మండల కేంద్రం బి. ఆర్. ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా లావణ్య- కృష్ణారెడ్డి బరిలో నిలిచారు. అభ్యర్థికి కత్తెర గుర్తు వచ్చింది అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆమె అన్నారు. అంతేకాకుండా గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి కొన్ని వార్డులలో మూర్తి కి కాలువలు సిసి రోడ్లు కనీస వసతులు లేక .ప్రజలు తీవ్ర ఇబ్బందులు పా డుతున్నారని .అని వారు అన్నారు .తాము ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే .కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరిగే విధంగా తాము పని చేస్తామన్నారు ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ. ప్రజల సమస్యల ను పరిష్కరించడమే తమ ధ్యేయమని ఆమె అన్నారు. కావున గ్రామ ప్రజలు ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓట్లు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మాజీ ఎంపీటీసీ .శ్రీనివాస్ చారి .పార్టీ సీనియర్ నాయకులు సిద్దయ్య . మహేష్ బాబు. మల్లేశం ఆంజనేయులు .లోకేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బరిలోకి చింతమడక గ్రామ దివ్యాంగుడు

### -గెలిచాక అధికారిక పనులతో పాటు ప్రజలకు వినూత్న హామీ



సిద్దిపేట,డిసెంబర్07(

ఎన్నికలు మొదలయ్యాక కొన్నిచోట్ల నామినేషన్ వేసిన అభ్యర్థులు ఇంటింటికి తిరిగి గడపగడపకు బొట్టు పెడుతూ ఓటు వేయాలని కోరుతూ అభ్యర్థులు ప్రచారాలు చేయడం ఇప్పటివరకు చూశారు కానీ ఎన్నికల ముందు ఒక్కసారి బొట్టు పెట్టి ఓట్లు అడిగి ఊరుకోవడం కొందరి అభ్యర్థుల ఆలోచనలు అయితే అందుకు భిన్నంగా ఒక్కసారి బొట్టు పెట్టి ఊరుకోనని గెలిచాక ఐదు సంవత్సరాలు తన వార్డుకు చెందిన ఏ ఇంట్లో విందు,వివాహాలు,పండగలు అయినా వారి ఇండ్ల గడపలకు ఉచితంగా రంగవల్లులతో పెయింటింగ్ వేస్తూ బొట్లు పెడతానని ఓ దివ్యాంగుడు వినూత్న హామీని ఇచ్చాడు.సిద్దిపేట రూరల్,మండలం చింతమడక గ్రామానికి చెందిన జాతీయ వికలాంగుల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జింక యాదగిరి పుట్టుకతో అంగవైకల్యం తన కళనే వృత్తిగా మార్చుకొని రంగవల్లులతో గడపల డిజైన్లు వేసుకుంటూ జీవిస్తున్నాడు.సమాజ సేవ అలాగే తను నివసిస్తున్న వార్డును అభివృద్ధి చేయాలని ఎన్నికల బరిలోకి దిగి చింతమడక గ్రామ మూడవ వార్డు అభ్యర్థిగా ఇటీవలే నామినేషన్ వేసి ఎన్నికల అధికారికి పత్రాన్ని అందించాడు.ఈ సందర్భంగా జింక యాదగిరి మాట్లాడుతూ మూడవ వార్డు అన్ని సౌకర్యాలలో వెనుకబడి ఉన్నదని,తాను గెలిస్తే నిజాయితీగా,నమ్మకంతో సిసి రోడ్లు,డ్రైనేజీ,నల్ల కనెక్షన్ మంజూరు చేయించి చెత్త రహిత వార్డుగ,కాలనీని పరిశుభ్రతలో ముందంజలో ఉంచుతానని హామీ ఇచ్చాడు



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### -: అంబేద్కర్ విగ్రహానికి భారీగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆయా పార్టీల నాయకులు



పుల్కల్ (ప్రతినిధి)

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం నాడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలను అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు భారీ ఎత్తున పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పుల్కల్ సర్పంచ్ అభ్యర్థి కృష్ణారెడ్డి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అనంతరావు కులకర్ణి పుల్కల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దయ్య మహేష్ బాబు ఆంజనేయులు ఇడికి లోకేష్ అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## త్వరలోనే మల్లన్న క్షేత్రానికి ఆదిత్య పరాశ్రీ రాక



చేర్యాల,డిసెంబర్07(

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రంలోని శ్రీకాళీ,శ్రీసరస్వతి,శ్రీలక్ష్మి అమ్మవార్లను శనివారం పాత్రికేయులు,సామాజిక సేవకులు గణేష్ తివారి అయ్యప్ప స్వామి భక్తులతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం త్రిశక్తి పీఠం పీఠాధిపతులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి వారిని కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి ఆలయానికి అలాగే చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి రావాలని కోరగా సానుకూలంగా స్పందించిన డాక్టర్ ఆదిత్య పరాశ్రీ వారు త్వరలోనే కొమురవెల్లికి,చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయానికి రానున్నట్లు గణేష్ తివారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.కొమురవేల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అక్కడినుండి చేర్యాల మండలకేంద్రంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారి దర్శనం అనంతరం ఆదిత్య పరాశ్రీ స్వామి వారు భక్తులతో మాట్లాడుతారని తెలిపారు.

## భారత రాజ్యాంగ రూపకర్తకు నివాళులు అర్పించిన వై.పండరి



నాగల్ గిద్ద

నాగల్ గిద్ధ మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై .పండరి నారాయణఖేడ్ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పులమలతో నివాళులుఅర్పించినారు. వై.పండరి ప్రసంగిస్తూ సమసమాజ స్వాప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా?? బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి ప్రతి గ్రామంలో జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ .నర్సింలు, శివానంద్, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# నా శ్వాస ధ్యాస గ్రామ అభివృద్దే

### – పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు).



అందోల్

నేరడిగుంట గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా మొదటి లక్ష్యం అని నా శ్వాస ధ్యాస గ్రామ అభివృద్ధి అని దయచేసి 4.వ నంబర్ ఫుట్ బాల్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలని కోరారు.నాకు మంత్రి దామోదర రాజనర్సింహ అండదండలు, తోడుగా మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మైలుగుండ్ల చందులత వీరమల్లప్ప మరియు దోడ్డోళ్ల కిష్టయ్య లు ఉన్నారని పెన్ గన్ న్యూస్ తో అన్నారు.మాది ఒకరికి మోసం చేసిన కుటుంబం కాదని,మోసపోతున్న కుటుంబం అని చీమకు కూడా హాని చేయలేమని అన్నారు.గ్రామంలో ఇప్పటి వరకు అందరికి న్యాయం చేసిన కుటుంబం నుండి వచ్చిన వాడినని నన్ను అర్థం చేసుకొని ఆదరించాలని కోరారు.నాకు జిమ్మిక్కులు రావని నిజాయితీగా ఉంటా నిజాయితీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నేరడిగుంట గ్రామ పంచాయతీ ప్రజలని అభ్యర్థించారు.

# అన్ని ఆలోచించి ఓట్ వేయాలి

### ౨- మాజీ సర్పంచ్ దోడ్డోళ్ల కిష్టయ్య.



అందోల్

నేరడిగుంట గ్రామ ప్రజలు అన్ని ఆలోచించి అభివృద్ధి ఓటు వేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ బలపరచిన అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు) ని ఫుట్ బాల్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరారు.నిలబడిన అభ్యర్థులను వారి గుణ గణాలను చూసి ఓటు వేయాలని కోరారు.ఎవరి ప్రలోభాలకు లోను కావద్దని,జిమ్మిక్కు రాజకీయాలు చేసి గ్రామాన్నీ నాశనం చేయాలని కొంతమంది స్వార్థ పరులు పన్నాగం పట్టారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల జోగినాథ్,చిన్న సంగయ్య (వరప్రసాద్) ప్రజలని కోరారు.అధికారంలో ఉన్నాం అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం నిజమైన కాంగ్రెస్ వాదులకు పట్టం కట్టి అభివృద్ధి కి సహకరించాలని సవినయంగా ప్రజలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్తికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసిన ఆడపడుచులు



అందోల్

ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ మరియు దామోదర రాజనర్సింహ బలపరచిన అభ్యర్థి పట్లోళ్ల వైద్యనాథ్ (రాజు)కు మద్దత్తుగా ఫుట్ బాల్ గుర్తుకు ఓట్ వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు.మొదటగా ఇంటి స్వాములు అయిన ఉమాపతి స్వామి ఇంటి నుండి ప్రచారం ప్రారంభించడం జరిగింది.అలాగే 6 వ వార్డు మెంబర్ గున్నాల మధు గౌన్ గుర్తు,5 వ వార్డు గ్యాస్ పోయి గుర్తు భీరప్ప కి వేసి గెలిపించాలని అభ్యర్థించారు.మా పట్లోళ్ల కుటుంబానికి ఒక అవకాశం ఇచ్చి సహకరించాలని కోరారు.4.వ నంబర్ గుర్తు చివరగా ఫుట్ బాల్ గుర్తు ఉంటుందని ఓట్ వేసి గెలిపించాలని కోరారు.

## పున్నేలు క్రాస్ వద్ద ఎస్ఎస్ టీ చెక్‌పోస్టును ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్



ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 6

హనుమకొండ జిల్లా పున్నేలు క్రాస్‌లో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వైలెన్స్ టీం (ఎస్ఎస్‌టీ) చెక్‌పోస్టును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, వాహనాల పర్యవేక్షణ, అనుమానాస్పద రవాణా నివారణపై అధికారులు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. చెక్‌పోస్టుకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలిస్తూ, విధుల్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, రోజువారీ వాహనాల తనిఖీలు సక్రమంగా జరుగుతున్నాయా అని అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, నియమాల ప్రకారం ప్రతి వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేసి ఎలాంటి అనుమానాస్పద రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## నేరడిగుంట గ్రామంలో అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించిన నాయకులు

అందోల్

ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బేగరి మని అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడడం జరిగింది.భారత రాజ్యాంగం రాసి బడుగు బలహీన వర్గాల జీవితాలు మార్చిన మహోన్నత వ్యక్తి అని ఈసందర్భంగా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోడ్డోళ్ల కిష్టయ్య,అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ళ జోగినాథ్,వరప్రసాద్,మొగులేష్,మన్నే నర్సింహులు,దుర్గయ్య,కిష్టయ్య,లవ్వ జగన్ గౌడ్,కేషయ్య,పరిపూర్ణ, కృష్ణ,నర్సమ్మ పాండరీ,దాను తదితరులు పాల్గొన్నారు





## సినిమాల్లో ఆడవాళ్లను ఆట వస్తువులుగా!

మారుతున్న ప్రపంచంలో మహిళల ప్రవర్తనలో చాలా మార్పులొచ్చాయి. పెరిగిన విద్య, సామాజిక జ్ఞానం, ఆర్థిక స్వేచ్ఛ కారణంగా స్త్రీలు ఇప్పుడు పురుషుల కంటే చాలా ఎక్కువ. స్త్రీ ఆకాశం ఎత్తు. అసలు మహిళ సాధించనిది లేనే లేదు. అంతరి క్షంలోకి కూడా ప్రయాణించగలదు. అయితే బాగా ఎదిగిన లేదా ప్రగతిశీల మహిళ ను పురుషాహంకారులు చూసే విధానం వేరు. ధైర్యంగా ప్రశ్నిస్తే లేదా ఎదురిస్తే ఆ మహిళను అహంకారి అని, దుర్మార్గురాలు అని ముద్ర వేస్తారు. కళారంగంలోనూ కథానాయికలను మారుతున్న వివిద దశలలో రకరకాల కోణాల్లో ఆవిష్కరించారు. మహిళా పాత్రాల్లో ఎన్నో మార్పులు: ప్రతి దశాబ్దానికొకసారి మహిళా పాత్రల చిత్రణ పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు సెలిగా, టూమచ్ బోల్డ్‌గా కూడా చూపించారు. కొన్నిసార్లు వ్యాంపులుగా, ఐటమ్ గాళ్స్‌గా కూడా చూపించారు. 90లలో స్త్రీ పాత్రలకు గ్లామర్ ఎక్కువగా అద్దారు. వ్యాంప్ పాత్రలు కూడా అప్పట్లో ఎక్కువ. కానీ కాలక్రమంలో చాలా మారింది. పొగ తాగే లేదా మద్యానికి బానిసైన స్త్రీని కూడా 2000 -2010 మధ్యలో చూపించారు. పార్టీలో నైట్ క్లబ్ లలో కనిపించే స్త్రీ పాత్రలను నాటి దర్శక రచయితలు రాసుకు నేవారు. అయితే ఇటీవలి కాలంలో నాయికా ప్రధాన చిత్రాలు పెరిగాయి. రాశీఖన్నా ఇవి గుర్తించలేదా: కథానాయికల రేంజ్ పెరిగింది. అనుష్కశెట్టి, నయనతార, కీర్తి సురేష్, సమంత, రష్మికా మందన్నా దక్షిణాదిలో ఏ స్థాయికిచేరారన్నది చెప్పాల్సిన పనిలేదు. దీపిక పదుకొణే, ఆలియా భట్, కత్రినా కైఫ్ వంటి నటీమణులు స్పై ఏజెంట్లుగా, పోలీస్ అధికారులుగా నటించి మేల్ పాత్రలతో పోటీపడుతున్నారు. ఇదంతా కళారంగంలో మహిళా నటీమణుల సాధించిన పురోగతిగానే చెప్పాలి. ఇంకా ముందుకెళ్తే మేల్ పాత్రలకు ధీటుగా ఛాన్స్ వచ్చినప్పుడల్లా సత్తా చాటుతున్నారు. మరి ఇవన్నీ నటి రాశీఖన్నా గమనించిందో? లేదో తెలియదు గానీ.. ఇదేం వివక్ష అంటోన్న నటి: తాజాగా సినిమాల్లో ఆడవాళ్లను ఆట వస్తువుల్లా చూపిస్తున్నారని ఆరోపించింది. ఈ వివక్ష చాలా కాలంగా కొనసాగుతుందని అభిప్రాయపడింది. అన్ని చిత్ర పరిశ్ర మల్లోనూ నటీమణుల పరిస్థితి ఇలాగే ఉందంది. మహిళా పాత్రలు ఇంకా తాను అనుకున్న స్థాయిలో రావడం లేదంది. భవిష్యత్తులోనైనా మార్పులొ స్తాయేమోనని ఎదురు చూస్తానంది. చాలా మంది నటీమణులు దీన్నో సమస్యగా భావిస్తున్నట్లు పేర్కొంది. గతంలో రీచా చద్దా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. ప్రస్తుతం రాశీఖ న్నా హిందీలో %-%బ్రిడ్జ్%-, -%తాల్కోన్ మెయిన్ ఏక్ చిత్రాల్లో నటిస్తోంది. అలాగే కొన్నికొత్త కథలు కూడా విందని..వాటికి త్వరలోనే సైన్ చేస్తుందని సమాచారం

# చిరంజీవి 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్రం నుంచి రెండో పాట

**'శశిరేఖ' పేరుతో రానున్న కొత్త సాంగ్-ఈ నెల 08న పాట విడుదల చేస్తున్నట్లు ప్రకటన**

**అనిల్ రావిపూడి దర్శకత్వంలో భారీ తారాగణంతో సినిమా**

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' (MSG) నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా నుంచి రెండో పాటను విడుదల చేసేందుకు చిత్ర బృందం తేదీని ఖరారు చేసింది. 'శశిరేఖ' పేరుతో రానున్న ఈ పాటను ఈ నెల 8న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పాటకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన ప్రోమోను కూడా అభిమానులతో పంచుకుంది.

ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'మీసాల పిల్ల' యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఆ పాట విజయంతో ఫ్యాన్స్ ఉత్సాహంగా ఉండగా, ఇప్పుడు రెండో పాట అప్‌డేట్ వారిలో మరింత జోష్ నింపింది.

ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మెగాస్టార్‌తో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రం కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ఆ హిట్ తో 100 కోట్ల ప్రాజెక్ట్‌లో ఛాన్స్!

హాలో తో ఎంట్రీ ఇచ్చిన కల్యాణి ప్రియదర్శన్ జర్నీ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆ సినిమా ఫలితంతో వెంట వెంటనే వరుసగా తెలుగు అవకాశాలు అందుకుంది. చిత్రలహరి%-, -%రణరంగం లాంటి చిత్రాల్లో మెరిసినా? అటుపై అమ్మడు మాత్రం టాలీవుడ్ లో బిజీ కాలేకపోయింది. దీంతో హీరో సినిమాతో కోలీవుడ్ లోనూ ఎంట్రీ ఇచ్చింది. అక్కడా సొగసరి కెరీర్ పుంజుకోలేదు. రెండు..మూడు చిత్రాలతోనే అక్కడా వడి వడిగాన అడుగులు వేసింది. అనంతరం మాలీవుడ్ లో మాత్రం బిజీ అయింది. రెండు..మూడేళ్లగా అవకాశాలు బాగానే అందుకుంటుంది. కార్తీ సినిమాకు కలిసొచ్చే బ్యూటీ: ఇటీవల విడుదలైన %-%లోక చాప్టర్ వన్ చంద్ర% తో భారీ విజయం అందుకుంది. కల్యాణీ కెరీర్ లో అతి పెద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచిందా చిత్రం. బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్ల వసూళ్లు సాధించడంతో? సౌత్ లో బాగా ఫేమస్ అయింది. ఫీమేల్ సెంట్రిక్ సస్పెన్స్ థ్రిల్లర్ కావడంతో కల్యాణీ పేరు మారు మ్రోగింది. ఇప్పుడిదే క్రేజ్ తో అమ్మడు మళ్లీ కోలీవుడ్ లో బిజీ అవుతుంది. ఇప్పటికే జెన్నీ% % చిత్రంలో నటిస్తోంది. తాజాగా కార్తీ హీరోగా నటిస్తోన్న %-%మార్షల్%-% లోనూ ఛాన్స్ అందుకుంది. సినిమా ఆన్ సెట్స్ లో ఉన్నా ఇంత కాలం హీరోయిన్ ఎంపిక పూర్తి చేయలేదు. ఇదొక డిఫరెంట్ జానర్: పలువురు భామల్ని పరిశీలించినా? వారందర్నీ పక్కన బెట్టి కల్యాణీని తీసుకున్నారు. ఆలస్యపు ఎంపిక కూడా మేకర్స్ కి కలిసొచ్చిందని చెప్పొచ్చు. మార్కెట్ పరంగా కలిసొస్తుంది. ఆసంగతి పక్కన బెడితే కార్తీ హీరోగా తెరకెక్కుతోన్న 29వ చిత్రమిది. తమిళ అనే డైరెక్టర్ తెరకెక్కిస్తున్నాడు. డ్రీమ్ వారియర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఇదొక డిఫరెంట్ జానర్ చిత్రం. కొన్ని వాస్తవ సంఘటనలు ఆధారంగా రూపొందిస్తున్నారు. సీ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ చిత్రమిది. ఇప్పటి వరకూ కార్తీ ఈ జానర్లో సినిమాలు చేయలేదు. బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో: ఇదే తొలి చిత్రం కావడంతో ఎంతో ఎగ్జైట్ మెంట్ తో పాల్గొంటున్నాడు. పాత్ర కోసం అవసరం మేర కార్తీ కొంత ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు సమాచారం. డిఫరెంట్ లుక్ లో కనిపిస్తాడని ప్రచారం జరుగుతోంది. రెండు భాగాలుగా చిత్రాన్ని రిలీజ్ చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. మొదటి భాగాన్ని వచ్చే ఏడాది రిలీజ్ చేయనున్నారు. ప్రస్తుతం కార్తీ హీరోగా నటించిన %-%వా వాతయార్%-% డిసెంబర్ లోనే రిలీజ్ అవుతుంది. అనంతరం వచ్చే ఏడాది ఆరంభంలో %-%సర్దార్ 2%-% కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది



# ధనుష్ 100 కోట్ల మార్క్




బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా%ౕ% వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా%ౕ%6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది%ౕ%ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ౕ%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.

# వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం...

**-మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్**

**-2-1 తేడాతో వన్డే సిరీస్ కైవసం-అజేయ సెంచరీతో చెలరేగిన యశస్వి జైస్వాల్**

**-చెరో నాలుగు వికెట్లతో సత్తా చాటిన కుల్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ**

దక్షిణాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా జయభేరి మోగించింది. విశాఖపట్నం ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో సఫారీ జట్టును చిత్తు చేసి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలిచింది. దీంతో ఇరు జట్లకు కీలకంగా మారిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది.

271 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతమైన శుభారంభాన్ని అందించారు. రోహిత్ శర్మ (75) దూకుడుగా ఆడగా, యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. జైస్వాల్ స్కోరులో 12 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 39.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.

అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, దక్షిణాఫ్రికాను 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ చేసింది. సఫారీ జట్టులో ఓపెనర్ క్వింటన్ డి కాక్ (106) సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్ బవుమా (48) ఫర్వాలేదనిపించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించారు. అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

